క్లుప్తంగా

కానుకొల్లు ఎస్సీవాడలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం



మండవల్లి: ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) ఆదేశాల మేరకు కానుకొల్లు ఎస్సీవాడలో కమ్యూనిటీ హాల్ నిర్మిస్తున్నట్టు సర్పంచ్ నాగదాసి థామస్ తెలిపారు. మంగళవారం ఆయన కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను పరిశీలించారు. వైఎస్సార్ సీపీ నాయకులు పుట్టి సత్యనారాయణ, సొసైటీ మాజీ అధ్యక్షుడు అడవి శ్రీనివాస్, ఉప సర్పంచ్ కుందేటి నాగేశ్వరరావు, వార్డు సభ్యులు బందెల పావని పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ రోడ్డు భద్రత పాటించాలి



గుడివాడరూరల్(గుడ్లవల్లేరు): రోడ్డు భద్రతను ప్రతి ఒక్కరూ పాటించాలని గుడివాడ డీఎస్పీ పి.శ్రీకాంత్ పేర్కొన్నారు. గుడ్లవల్లేరు గ్రామంలోని పాలిటెక్నిక్ కళాశాలలో 35వ జాతీయ రోడ్డు భద్రత ఉత్సవాల సందర్భంగా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు మంగళవారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డీఎస్పీ మాట్లాడుతూ రహదారి భద్రత జీవితానికి రక్ష అనే నినాదంతో వాహన చోదకులు ముందుకు సాగాలని సూచించారు. గుడివాడ తాలూకా సీఐ కె.ఏసుబాబు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే రహదారి భద్రత గురించి ప్రతి ఒక్క విద్యార్థి అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్య ద్వారానే జీవితంలో అన్ని లభిస్తాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ జి.సత్యనారాయణ, కళాశాల అకడమిక్ డెవలప్‌మెంట్ కో–ఆర్డినేటర్ జీవీవీ సత్యనారాయణ పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'ను సద్వినియోగం చేసుకోవాలి



తోట్లవల్లూరు: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తోట్లవల్లూరు ఎంపీడీఓ తుంగల స్వర్ణలత సూచించారు. మండలంలోని యాకమూరులో జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 వైద్య శిబిరం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మాధవి, డాక్టర్ అమృతవల్లి, డాక్టర్ నాగ చక్రవర్తి 603 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, ఈసీజీ, కళ్లు, రక్త పరీక్షలను ఆరోగ్య సిబ్బంది నిర్వహించారు. శిబిరాన్ని ఎంపీడీఓ స్వర్ణలత, సర్పంచ్ గాదె కనకదుర్గ సందర్శించి పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి పూర్ణేశ్వరి పాల్గొన్నారు.

ప్రజల అవసరాలు తీర్చడమే లక్ష్యం



మండవల్లి: ప్రజల అవసరాలు తీర్చడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. మండవల్లి మండలం కానుకొల్లులో రూ.63.20 లక్షలతో చేపట్టే మంచినీటి చెరువు అభివృద్ధి పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఎన్నార్ మాట్లాడుతూ వేసవి సమీపిస్తుండటంతో ప్రతి గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా చెరువులను అభివృద్ధి చేస్తూ, ప్రజల మౌలిక అవసరాలను గుర్తించి వాటిని అందించడంలో జగనన్న ప్రభుత్వం ముందుంటుందని చెప్పారు. జగన్‌ను అందరూ మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామ దుర్గాప్రసాద్ (రాము), మండల సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు బేతపూడి యేసోబురాజు, సర్పంచ్ నాగదాసి థామస్, ఎంపీటీసీ సభ్యురాలు పుట్టి మీనాకుమారి, పుట్టి సత్యనారాయణ, మెండా సురేష్, సొసైటీ అధ్యక్షుడు బొమ్మనబోయిన గోకర్ణ, ఎంపీటీసీ కమదం నాయనబాబు, శివాలయం చైర్మన్ ఆర్ యశోధనరావు, శొంఠి వీరముసలయ్య, విష్ణుమూర్తుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజా శ్రేయస్సే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ లక్ష్యం

గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని



సమస్యలను ఫోన్‌లో అధికారులకు వివరిస్తున్న ఎమ్మెల్యే కొడాలి నాని, పక్కన తహసీల్దార్, వైఎస్సార్ సీపీ నాయకులు

గుడివాడరూరల్: ప్రజా శ్రేయస్సే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ లక్ష్యమని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) పేర్కొన్నారు. స్థానిక రాజేంద్రనగర్‌లోని ఎమ్మెల్యే నాని స్వగృహంలో నియోజకవర్గంలోని ప్రజల నుంచి పలు సమస్యలపై మంగళవారం అర్జీలను స్వీకరించారు. ప్రజా సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే కొడాలి నాని వాటి పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను ఫోన్‌లో ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారన్నారు. నియోజకవర్గంలోని సమస్యలను ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చిన వెంటనే సంబంధితశాఖల అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేసిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ సీపీ ప్రభుత్వమని ఎమ్మెల్యే మరోసారి గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో కూడా మరోసారి వైఎస్సార్ సీపీని అధికారంలోకి తీసుకొచ్చి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేస్తే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలు, కుతంత్రాలను ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్, గుడ్లవల్లేరు మండల సోషల్ మీడియా కన్వీనర్ గుదే రవి, వైఎస్సార్ సీపీ నాయకుడు వీరిశెట్టి నరసింహారావు, బీసీ సంఘ నాయకుడు ఆర్.మురళీధర్, తహసీల్దార్ కె.ఆంజనేయులు పాల్గొన్నారు.

గాంధీ ఆశయ సాధనకు కృషి



గుడివాడలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పించి, ప్రతిజ్ఞ చేస్తున్న సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు



మండవల్లిలో కుష్టు నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయిస్తున్న సర్పంచ్ ఝూన్సీ



పమిడిముక్కల్లో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ వెంకటేశ్వరరావు



తోట్లవల్లూరులో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఉమామహేశ్వరరావు

గుడివాడరూరల్: దేశ స్వాతంత్య్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మహాత్మాగాంధీ ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాలని వైఎస్సార్ సీపీనాయకురాలు, మాజీ కౌన్సిలర్ మాదాసు వెంకటలక్ష్మి పేర్కొన్నారు. స్థానిక 16వ వార్డు సచివాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామని సచివాలయ ఉద్యోగులు, వార్డు వలంటీర్లు, గృహసారథులతో ప్రతిజ్ఞ చేయించారు. 16వ వార్డు సచివాలయ ఇన్‌చార్జి ఎ.కృష్ణమోహనరావు, కన్వీనర్ సింహాచలం, వి.రమణకుమార్ పాల్గొన్నారు.

మహాత్మునికి ఘన నివాళి

మండవల్లి: మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా బాపూజీకి మంగళవారం మండవల్లి గ్రామ సచివాలయంలో సర్పంచ్ మెండా ఝూన్సీ ఘనంగా నివాళులర్పించారు. బ్రిటిష్ వారి పారదోలి దేశానికి స్వాతంత్య్రం సముపార్జించిన గాంధీ మహాత్ముడు అని పేర్కొన్నారు. అనంతరం కుష్టు నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. కుష్టుపై అవగాహన కల్పించి, ప్రతిజ్ఞ చేయించారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు మెండా సురేష్, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

మండవల్లి గాంధీ సేవాశ్రమంలో నివాళి

మండవల్లి: మండవల్లి శ్రీ గాంధీ సేవాశ్రమంలో మంగళవారం గాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఆశ్రమ కార్యనిర్వహణాధికారి కొవ్వాడ దివ్యశ్రీ ఆశ్రంలో ఉన్న గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు.

కలిదిండిలో..

కలిదిండి: వాసవీ క్లబ్, ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక హైస్కూల్లో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆర్య వైశ్య సంఘాల అధ్యక్షుడు వూర శ్రీధర్, ఎంపీటీసీ నీలి సుమన్, వాసవి క్లబ్ కలిదిండి గోల్డ్ అధ్యక్షుడు బత్తుల రఘురామ్, వాసవీ క్లబ్ కార్యదర్శి సుబ్బయ్య, జోన్ చైర్మన్ నూకల శ్యామలరావు గుప్తా పాల్గొన్నారు.

పమిడిముక్కలలో..

పమిడిముక్కల: స్థానిక మండల పరషత్ కార్యాలయంలో గాంధీ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి ఎంపీడీఓ కొండేటి వెంకటేశ్వరరావు పూలమాలేసి నివాళులర్పించారు. ఏఓ రాజు, వైస్ ఎంపీపీ గంజాల సీతారామయ్య, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యలమంచిలి గణేష్, మండల సచివాలయాల కన్వీనర్ జగన్ పాల్గొన్నారు.

తోట్లవల్లూరులో..

తోట్లవల్లూరు: మహాత్మగాంధీ వర్ధంతి కార్యక్రమం తోట్లవల్లూరులో మంగళవారం ఘనంగా జరిగింది. స్థానిక వాసవీ ఆలయం వద్ద వాసవీక్లబ్ జోనల్ చైర్మన్ తమ్మన ఉమామహేశ్వరరావు గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు నివాళులర్పించారు. వాసవీ ఆలయ చైర్మన్ ఉదయ సూర్యసుధాకర్, వాసవీక్లబ్ అధ్యక్షుడు శివన్నారాయణ, కార్యదర్శి కిరణ్, ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త శేషశ్రీనివాసరావు, కార్యదర్శి తమ్మన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తి నింపేందుకే 'ఆడుదాం.. ఆంధ్రా'

పామర్రు ఎమ్మెల్యే అనిల్‌కుమార్



పురుషుల విజేత క్రికెట్ జట్టుకు కప్పును అందజేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

పామర్రు: యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఏపీ ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం నిర్వహిస్తోందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. స్థానిక కంచర్లరామారావు జెడ్పీ హైస్కూల్లో నియోజకవర్గ స్థాయిలో ఆడుదాం ఆంధ్రా పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదాన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం యువతను క్రీడల వైపు పయనించేందుకు సచివాలయ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

విజేతలు వీరే..

నియోజకవర్గ స్థాయిలో జరిగిన పోటీల్లో క్రికెట్ పురుషుల పోటీలలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలను మొవ్వ, పమిడిముక్కల, పెదపారుపూడి మండలాలు గెలుపొందాయి. మహిళల పోటీలలో మొవ్వ, పామర్రు, తోట్లవల్లూరు మండలాలలు నిలిచాయి. ఖో–ఖో పురుషుల పోటీలలో పమిడిముక్కల, పామర్రు , మొవ్వ సాధించగా మహిళల పోటీలలో పామర్రు, పెదపారుపూడి, మొవ్వ మండలాలు ప్రథమ ద్వితీయ తృతయ స్థానాలు సాధించాయి. విజేతలైన వారికి కప్పులు, మెమెంటోలు, ప్రశంసా పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. విజేతలైన వారికి ప్రథమ బహుమతిగా రూ.35వేలు, ద్వితీయ బహుమతి రూ.15వేలు, తృతీయ బహుమతిగా రూ.5వేలు చొప్పున వారి వారి అకౌంట్‌లో జమ చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కె కస్తూరి, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ దేవిరెడ్డి బాల వెంకటేశ్వరరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు, డీఎల్‌డీఓ నాంచారరావు, పామర్రు ఎంపీడీఓ వై రామకృష్ణ, నాయకులు వెంకటేశ్వరరావు, రాంబాబు, నియోజకవర్గ క్రీడల ఇన్‌చార్జి జవహర్‌బాబు, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆనంద్‌రెడ్డి, పీడీలు బాలస్వామి, రామారావు, రత్నశేఖర్, రమణారావు, రవీంద్ర, రవికిషోర్, మురళీ, నారాయణ, రాము పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు చర్యలు

ఆర్డీఓ పద్మావతి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ పద్మావతి

గుడివాడరూరల్: రానున్న సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ముందస్తుగానే అన్ని చర్యలు తీసుకుంటుంన్నట్లు గుడివాడ ఆర్డీఓ పి.పద్మావతి పేర్కొన్నారు. స్థానిక కొత్త మున్సిపల్ కార్యాలయంలో గుడివాడ డివిజన్‌లోని ఎన్నికల అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. తొలుత ఎన్నికలు జరిగే సమయంలో ఎన్నికల అధికారులు, సిబ్బంది తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ నియోజవకర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ప్రశాంత వాతావరణంలో ఎన్నికల పోలింగ్ నిర్వహించేలా జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల వద్ద చేపట్టాల్సిన చర్యలు, ఇతర విషయాలను ఇప్పటికే ఎన్నికల అధికారులు, సిబ్బందికి వివరిరించినట్లు తెలిపారు. అదే విధంగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చే సీనియర్ సిటిజన్స్‌కు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా ఇప్పటి నుంచే బీఎల్‌ఓలు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, శానిటేషన్, వైద్య సేవలు తదితర వసతులు కల్పించేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. సమావేశంలో తహసీల్దార్ కె.ఆంజనేయులు, డిప్యూటీ తహసీల్దార్ కిశోర్, ఆర్ఐ నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యరంగంలో కొత్త అధ్యాయం

ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు: ఆరోగ్య రంగంలో కొత్త అధ్యాయానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాంది పలికారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. వింజరం సచివాలయంలో ఆరోగ్య సురక్ష ఫేజ్–2 కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. సీఎం జగన్ వైద్య చికిత్సల పరిమితిని రూ.25 లక్షలకు పెంచారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, సర్పంచ్ ధర్మరాజుల నాగమణి, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు భట్రాజు శివాజీ, నాయకులు ఉలిసి సత్యనారాయణ, అంబటి కృష్ణ పాల్గొన్నారు.

పైపులైను పనుల పరిశీలన

ఆచవరం పంచాయతీ పరిధి ఆనందరావుపేటలో చేపట్టిన పైప్‌లైన్, స్కూల్ బిల్డింగ్ పనులను ఎంపీపీ అడవి కృష్ణ మంగళవారం పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలతో పనులు పూర్తిచేయాలని అన్నారు. మాజీ సర్పంచ్ దండే సైమన్, కాంట్రాక్టర్ తోట మహేష్, మండల పరిషత్ సూపరింటెండెంట్ ప్రకాష్ పాల్గొన్నారు.

సుబ్బారాయుడికి అభిషేకాలు

ముదినేపల్లి రూరల్ : ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం – చేవూరుపాలెం సెంటర్లోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో స్వామికి మంగళవారం అభిషేకాలు నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి వచ్చి, స్వామిని దర్శించుకున్నారు. పుట్టలో పాలుపోసి పాల పొంగళ్ల శాల వద్ద నైవేద్యాలు తయారుచేసి స్వామికి సమర్పించుకున్నారు. కార్యక్రమాలను ఆలయ సహాయ కమిషనర్ నేల సంధ్య, సిబ్బంది పర్యవేక్షించారు.

ఆక్రమణలు తొలగించండి

ముదినేపల్లి రూరల్: ప్రభుత్వం పంపిణీ చేసిన భూముల్లో ఆక్రమణలు తొలగించాలని మండలంలోని వైవాక గ్రామ ఎస్సీలు జిల్లా కలెక్టర్‌ను కోరారు. దళిత నేత పోడ్రు జోషి ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు సోమవారం వినతిపత్రం అందజేసినట్టు తెలిపారు. గ్రామంలో 94.5 ఎకరాల భూమిని 317 మంది దళితులకు 30 సెంట్ల వంతున ప్రభుత్వం పంపిణీ చేసిందని పేర్కొన్నారు. కొందరు బడా రైతులు ఎస్సీలను లోబరుచుకుని భూములను ఆక్రమించి చెరువు తవ్వుతున్నట్టు తెలిపారు. ఈ ఆక్రమణలను తొలగించడంతో పాటు, వెంటనే పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చినట్లు పేర్కొన్నారు.

వివాహిత అదృశ్యంపై కేసు నమోదు



అంకిత

తోట్లవల్లూరు: వివాహిత అదృశ్యంపై పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైన ఘటన తోట్లవల్లూరులో జరిగింది. పోలీసుల కథనం మేరకు ముదినేపల్లి మండలం శింగవరం గ్రామానికి చెందిన ముత్యాల అంకిత ఈ నెల 25న మండలంలోని పాములలంక గ్రామంలోని బంధువుల ఇంటికి వచ్చింది. ఈ నెల 29న విజయవాడ వెళ్లేందుకుగానూ అంకితను ఆమె బావ దొడ్డా సాంబశివరావు తోట్లవల్లూరులో బస్సు ఎక్కించాడు. అప్పటి నుంచి ఆమె ఆచూకీ లభ్యం కాకపోవటంతో తండ్రి ముత్యాల రామారావు తన కుమార్తె కనిపించడం లేదంటూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ఎస్ఐ పి.విశ్వనాథ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పర్యావరణ శాస్త్రాల్లో పరిశోధన పద్ధతి

- కైకలూరు నుంచి అంతర్జాతీయ వెబినార్
- రిసోర్స్‌పర్సన్‌గా కృష్ణా యూనివర్సిటీ వీసీ జ్ఞానమణి



వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ జ్ఞానమణి

కైకలూరు: పర్యావరణం అనే మాటకు ప్రపంచ దేశాలు ఉలిక్కిపడుతున్నాయి. మానవాళి మనుగడలో కీలక భూమిక పోషిస్తోన్న ఈ అంశంపై తరుచూ పలు యూనివర్సిటీలు వెబినార్‌లు నిర్వహించి దేశ, విదేశాల్లోని నిపుణుల అభిప్రాయాలను అందరికీ తెలియచేస్తున్నాయి. అటువంటిదే కైకలూరు వైవీఎన్నార్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో డిపార్టుమెంట్ ఆఫ్ కెమిస్ట్రీ, ఫిజిక్స్, బోటనీ, జుయాలజీ, కాలేజీ ఐక్యూఏసీ సంయుక్త ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ వెబినార్ – రీసెర్చ్ మెథడాలజీ ఇన్ ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్ అనే అంశంపై వెబినార్ మంగళవారం నిర్వహించారు. దీనికి కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టరు బి.రఘునాథరెడ్డి అధ్యక్షత వహించారు. రిసోర్స్‌పర్సన్ హోదాలో కృష్ణ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ జి.జ్ఞానమణి పర్యావరణ ఆవశ్యకతను వివరించారు. మద్రాసు ఐఐటీ ప్రొఫెసర్ డాక్టర్ బల్ల రాజ్‌కుమార్ పొల్యూషన్ అండ్ ఇట్స్ కెమిస్ట్రీ ఏ త్రెట్ టూ ది బయోస్ఫియర్ అనే అంశాన్ని లోతుగా విశ్లేషించారు. వెబినార్‌కు ప్రధాన పోషకులుగా కమిషనర్ కాలేజీయెట్ ఎడ్యుకేషన్, విజయవాడకు చెందిన పోల భాస్కర్, మంగళగిరి సీసీఈ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ డేవిడ్‌కుమార్ స్వామి వ్యవహరించారు. వక్తలుగా ఐర్లాండ్, తమిళనాడు, ఇజ్రాయేల్, విశాఖపట్నానికి చెందిన బల్ల రాజ్‌కుమార్, అరుల్ మణికంధన్, జి.జస్వంత్, డొల్ల తరుణ్ వ్యవహరిస్తున్నారు. కైకలూరు కాలేజీకి చెందిన వెబినర్ కో ఆర్డనేటర్లు కేఏ ఇమ్మానియేల్, కె.పాల్ దివాకర్ మాట్లాడుతూ బుధవారంతో వెబినార్ ముగిస్తోందన్నారు. వెబినార్‌లో పాల్గొంటున్న దేశ విదేశాల్లో విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులకు పర్యావరణ అవవ్యకతపై చక్కటి అవగాహన ఏర్పడుతోందన్నారు. వెబినార్‌లో పంచుకున్న అభిప్రాయాలు, ఇతర ఆలోచనలు పుస్తకరూపంలో వస్తాయని నిర్వాహకులు తెలిపారు.

గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

కలిదిండి: గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సర్పంచ్ మసిముక్కల మారుతీ ప్రసన్న అన్నారు. కలిదిండి పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ సభ మంగళవారం నిర్వహించారు. ఉపాధి హామీ పథకంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పంచాయతీలో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ తదితర అంశాలపై చర్చించి, ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డీఆర్పీ పవన్, పంచాయతీ కార్యదర్శి ఉదయ భాస్కర్ పాల్గొన్నారు.

గ్రామాలకు స్వచ్ఛమైన తాగునీరు సరఫరా

ఎమ్మెల్యే డీఎన్నార్



ఆటపాకలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్



శ్రీవాణి ట్రస్టు ద్వారా రామాలయ నిర్మాణానికి వచ్చిన నిధులను నిర్వాహకులకు అందజేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు: నియోజకవర్గంలోని గ్రామాలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. నరసాయిపాలెంలో రూ.52 లక్షల జలజీవన్ మిషన్ నిధులతో పైపులైన్ పనులను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో ప్రతి కుటుంబానికీ ఉచితంగా కుళాయిలు అందిస్తామన్నారు. ఆటపాక గ్రామంలో జిల్లా, మండల పరిషత్‌ల నిధులు రూ.20 లక్షలు, ఎంపీ ల్యాండ్స్ నుంచి రూ.10 లక్షలు వెరసి రూ.30 లక్షలతో సీసీ రోడ్ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ అడవి కృష్ణ, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, సర్పంచులు తలారి మణి, కొవ్వూరి రాధాకృష్ణ, రాష్ట్ర, జిల్లా ముస్లిం మైనార్టీ విభాగ కమిటీ నాయకులు ఎండీ హమీద్, షేక్ రఫీ, కైకలూరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, నాయకులు పటాకుల దశరథ రామయ్య, తలారి జాన్, బోడావుల పెద్దిరాజులు, బావిశెట్టి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

శ్రీవాణి ట్రస్టు నిధుల పంపిణీ

ముదినేపల్లి మండలం కొరగుంటపాలెంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీవాణి ట్రస్టు రామాలయ నిర్మాణానికి రెండో విడత నిధులు రూ.3.67 లక్షలు విడుదల చేసింది. ఈ చెక్కును కైకలూరులో ఎమ్మెల్యే నాగేశ్వరరావు (డీఎన్నార్) మంగళవారం కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పేరే రామకృష్ణ, పరసా నాగమల్లేశ్వరరావు, వాకాని గోపాలరెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ మళ్లీ అధికారంలోకి రావాలి

ఎమ్మెల్యే అనిల్‌కుమార్



వంతెనను ప్రారంభిస్తున్న ఎమ్మెలే కైలే అనిల్‌కుమార్

నిడుమోలు(మొవ్వ): మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నా.. కుల, మత, రాజకీయాలకతీతంగా సంక్షేమ ఫలాలు అందాలన్నా రాష్ట్రంలో మళ్లీ వైఎస్సార్ సీపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పేర్కొన్నారు. మొవ్వ మండలం నిడుమోలు గ్రామంలో రూ.40లక్షల వ్యయంతో నిర్మించిన సచివాలయ భవనాన్ని, రూ.21.80లక్షల వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, 20లక్షల వ్యయంతో నిర్మించిన ఎస్సీ స్మశాన వాటికకు అవసరమైన వంతెనను, రూ.26.75 లక్షలతో నిర్మించిన ఆరు సీసీ రోడ్డులను ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే చెందుతుందన్నారు. నిడుమోలు గ్రామంలో 30 సంవత్సరాలుగా కలగా మిగిలిన ఇళ్ల స్థలాల సమస్యకు నేటి వైఎస్సార్ సీపీ పాలనలో తెర పడిందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొమరగిరి అంజలి, జెడ్పీటీసీ సభ్యురాలు రాజులపాటి పార్వతి, ఎంపీపీ కొండేటి ఇందిర, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రాఘవరావు, వైస్ ఎంపీపీలు డొక్కు వెంకటేశ్వరరావు, కందుల వెంకట కోటేశ్వరరావు(కొండలు), ఉపసర్పంచ్ మురళీ, పీఏసీఎస్ అధ్యక్షుడు రామకృష్ణ, తహసీల్దార్ వీరాంజనేయప్రసాద్, ఎంపీడీఓ సుధా ప్రవీణ్, నాయకులు శ్రీనివాసరెడ్డి, మోహన్‌రావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

1న గుడివాడలో సూపర్‌స్టార్ కృష్ణ విగ్రహావిష్కరణ



ఎమ్మెల్యే కొడాలి నానిని కృష్ణ విగ్రహావిష్కరణకు ఆహ్వానిస్తున్న నిర్వాహకులు

గుడివాడరూరల్: ఫిబ్రవరి 1వ తేదీన గుడివాడ కొత్త మున్సిపల్ కార్యాలయం వద్ద సూపర్‌స్టార్ కృష్ణ విగ్రహావిష్కరణకు గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని)ని నిర్వాహకులు మంగళవారం ఆహ్వానించారు. ఈ సందర్భంగా క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను కృష్ణ అభిమానులు, నిర్వాహకులు కలసి ముఖ్య అతిథిగా హాజరు కావాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగు సినీ ఇండస్ట్రీలో ఎన్నో చిత్రాల్లో నటించి ప్రజలను అలరించిన మహానటుడు సూపర్‌స్టార్ కృష్ణ అన్నారు. అలాంటి నటుడు విగ్రహం గుడివాడలో ఏర్పాటు చేస్తున్న నిర్వాహకులు అభినందనీయులన్నారు. విగ్రహావిష్కరణకు హాజరవుతానని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కృష్ణ ప్రజాశక్తి అధ్యక్షుడు అడుసుమిల్లి రాజేంద్రప్రసాద్, గుడివాడ ప్రజాశక్తి అధ్యక్షుడు శాగా శంకర్ మహదేవ్, సెక్రటరీ నల్లూరి శ్రీనివాసరావు, కృష్ణ అభిమాన సంఘాల నాయకులు పోట్లు శ్రీనివాసరావు, మెరుగుమాల విశ్వేశ్వరరావు, బీఎస్ రాజు, కందిమళ్ల నాగమల్లేశ్వరరావు, కొల్లిపర సాయిసుబ్రహ్మణ్యం, మురళీ పాల్గొన్నారు.